# క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి

## New Heaven and New Earth

**వాక్యభాగము: 2 పేతురు 3:7-18.**

### ఉపోద్ఘాతము

పేతురు పత్రికల మన అధ్యయనమునందు ఇది చివరి పాఠము. ఇంతకు ముందు మనము చదివిన పాఠములు, ఈ పత్రికలు పేతురు ఎందుకు వ్రాశాడు మరియు యేసు తన్నుతాను మరల ప్రత్యక్షపరచుకొనుటను గూర్చి సాతాను యొక్క అబద్ధ బోధకులు మరియు అపహాసకుల యొక్క దాడులను ఎదుర్కొనుటకు అసలు గ్రహీతలను అతను ఎలా సిద్ధపరుస్తున్నాడు అను విషయములను గూర్చి ఉన్నవి. నేడు కూడ క్రైస్తవులు ప్రతిచోట సిద్ధపడియుండవలెను ఎందుకంటె, సాతాను యుక్తిగా ఉపయోగించు దురాశపరులైన అబద్ధబోధకులు, అపహాసకులు దేవుని సంఘ మని పిలువబడు దానిని మ్రింగువేయుటకు చూస్తున్నారు (1 పేతురు 5:8). ఈ పాఠ్య భాగము నందు పేతురు వారికి మరియు మనకు కూడ కాలంతపు దృశ్యమును మరియు ప్రస్తుత "భూమి ఆకాశముల నాశనమును" చూపిస్తున్నాడు. అసలు గ్రహీతలు ఈ యుగాంతపు దృశ్యమును ఇంతకు ముందే అర్ధము చేసికొనియున్నారు (2 పేతురు 1:12-15). మనము "ముగింపు ఆట" యొక్క స్పష్టమైన దృశ్యమును కలిగిఉండవలెను ఎందుకంటె, వివేచించలేని దానియందు మనము విశ్వాసము కలిగిఉండలేము.

ఈ పాఠ్యభాగము యేసు వచ్చినప్పుడు ఏది బయలుపరచబడుతుందో "ఇంతకు ముందే ఉన్న, అయితే ఇంకా పొందని" దృశ్యాన్ని మనకిస్తుంది. కాబట్టి క్రైస్తవులు ప్రతి దినము "అన్నిటి అంతము సమీపమైయున్నది" 1 పేతురు 4:7 అన్నట్లుగా జీవించవలెనని హెచ్చరింపబడిరి. రేపు ఉండకపోవచ్చును. "అయితే ప్రభువు దినము దొంగ వచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును, పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దాని మీదనున్న కృత్యములును **కాలిపోవును**" 2 పేతురు 3:10 (కాలిపోవుటకు గ్రీకు మాట katakio అనగా పూర్తిగా దహించబడుట). కాబట్టి మన విశ్వాసపు దృష్టి "క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి"పై నుండవలెను, ఈ నూతన నివాసమందు, మన విశ్వాస మూలమైన నిరీక్షణ కొరకు మనకు అనుభవపూర్వక దృష్టి అవసరము.

"క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి"ని గూర్చి ప్రజలు వివిధ ఊహలు రూపొందించినట్లు మనకు ఖచ్చితముగా తెలియును. "గూగుల్ సెర్చ్"నందు ఒక మాట టైపు చేసి చూడండి, తీవ్రముగా వెదుకువారి మరియు అపహాసకుల అనేక దృశ్యములు మనము చదువవచ్చును. అనేక మంది తిన్నగా అపొస్తలుడైన యోహాను వ్రాసిన ప్రకటన 21:1-7లోని అందమైన దృశ్యమునకు పోవుదురు. అయితే క్రైస్తవులు భూమిమీదనున్న ప్రజల యొక్క వ్యాఖ్యానములపై ఆధారపడకూడదు. యోహాను యేసుక్రీస్తునుండి దూత ద్వారా పొందిన సందేశపు రహస్యమును మనమెరిగియున్నాము. "ఇదిగో త్వరగా వచ్చుచున్నాను, వాని వాని క్రియచొప్పన ప్రతివాని కిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది" ప్రకటన 22:12 అని యేసు మనకుఅభయమిస్తున్నాడు.

ఈ పాఠము పేతురు పత్రికల సందర్భము యొక్క హద్దులో ఉన్నది. యుగాంత శాస్త్రపు విస్తృత అధ్యయనము కొరకు దయచేసి "దేవుని రాజ్యము" అను నా పుస్తకములో, ఆరవ భాగము 1-8 పాఠములు చదువుము. అది నా వెబ్సైట్లో కూడఉంచబడినది. www.kingdom ofchrist. info గ్రీకు మాట eschatos అను విశేషణము, క్రొత్త నిబంధననందు "అంత్య" అని తర్జుమా చేయబడినది. యుగాంతశాస్త్రము మరణమునకు సంబంధించి, లోకాంతమునకు లేక మానవ జాతి యొక్క చివరి గమ్యమునకు సంబంధించిన విశ్వాసము.

### పాఠము

యేసు ప్రభువు మన బహుమానాలతో వస్తున్నాడని ఆయన కల్పించిన నమ్మకమును గూర్చి "అపహసింప" బడుటనుండి సంఘమును సిద్ధపరచు సందర్భము నందు ఈ పాఠము యొక్క శీర్షికను పేతురు పరిచయం చేసినాడు(2 పేతురు 3:3-7). "దేవుని దినపు రాకడ కొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో ఆపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను, భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను" 2 పేతురు 3:11, 12 అను మనవితో పేతురు తన పత్రికల ముగింపు సందర్భములో ఈ ప్రకటన చేసియున్నాడు. క్రైస్తవుల నూతన విలాసము "నీతిమంతుల గృహము" అయినందున, మనము మన శీలమునందు, ప్రవర్తననందు పరిశుద్ధలముగా ఉండవలెను. మన శరీరములను నీతి సాధనములుగా ఉపయోగించుట, మన "ఆత్మలు" పరిశుద్ధముగా ఉండు ఫలితమౌవుతుంది. ఇప్పుడు మన పిలుపు విషయంలో సార్ధకము, ఫలవంతమైన క్రైస్తవులమైన మనకు నూతన ఆకాశము మరియు నూతన భూమి అంటే అర్ధమిదే (2 పేతురు 1:8-11; ఎఫెసీ. 4:1). ఈ క్రింది మాటలలో మన విశ్వాసము యొక్క సారాంశమును పేతురు పట్టుకొని యున్నాడు.

> *మీరాయనను చూడకపోయినను ఆయనను ప్రేమించుచున్నారు; ఇప్పుడు ఆయనను కన్నులారా చూడకయే విశ్వసించుచు, మీ విశ్వాసమునకు ఫలమును, అనగా ఆత్మరక్షణను పొందుచు, చెప్ప నశక్యమును మహిమయుక్తమునైన సంతోషముగలవారై ఆనందించుచున్నారు" 1 పేతురు 1:8, 9*

"క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి" యొక్క అతని ఉపయోగమును గూర్చి మనము అనుభవపూర్వక గ్రహింపు పొందుటకు అతని పత్రికల ద్వారా పేతురు ఆలోచన సరళిని అనుసరించు దుము. యేసు ప్రత్యక్షమైనప్పుడు సంభవించు విషయములను గూర్చి అనేక ఆసక్తికరమైన

వాస్తవములను అతడు చెప్పియున్నాడు. యేసుక్రీస్తు ఆకాశములో ప్రత్యక్షమైనప్పుడు ఏమి జరుగు తుందో దానికి సంబంధించిన లేఖనములను మాత్రమే మనము ఆలోచన చేయుదుము (లూకా 21:33-36). అతని పత్రికలలో ఉన్న ఇతర సంగతులు, గ్రహీతల సిద్ధబాటు మరియు మన ఆత్మీయ ఎదుగుదలకు సంబంధించినవి.

పేతురు మొదటి పత్రిక విషయపు మొదటి ఆలోచన నందే అతడు క్రైస్తవుల స్వాస్థ్యమును పరిచయము చేసినాడు. "అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము (గ్రీకు kleronomia, వారసత్వము అనగా సంపాధ్యము) మనకు కలుగునట్లు, ఆయన తన విశేష కనికరము చొప్పున మనలను మరల జన్మింపజేసెను. కడవరి కాలమందు (eschatos) బయలుపరచబడుటకు (గ్రీకు apokalupto) సిద్ధముగానున్న రక్షణ (గ్రీకు soteria, రక్షించు, భద్రత కల్పించు) మీకు కలుగునట్లు" 1 పేతురు 1:4, 5. 1 పేతురు 1:5; 5:1-4లో "బయలుపరచ బడుటకు" అను మాటకు apokalupto అను గ్రీకు మాట తర్జుమా చేయబడినది. ఇది రెండు మాటల కలయిక, apo - నుండి; kalupto - కప్పుటకు, అది కప్పుతీయు, ముసుగు తొలగించు అను భావమునిస్తుంది. ఇప్పుడు క్రైస్తవులు నిరీక్షించునది కప్పు తీయబడియున్నది. అక్కడ నుండి మన ఆత్మలు వచ్చినవి గనుక అవి మన న్యాయమైన సంగతులు (లూకా 16: 10-12; ప్రసంగి 12:7). క్రైస్తవుల కొరకు దేవుని పిలుపు "ఇంటికి రండి" అని.

దేవుని నిత్య రాజ్యమునందు వాగ్దాన ప్రకారము దేవుని పరిశుద్ధ పిల్లలుగా మన ఆత్మల యొక్క స్థాయి, స్థితి, విశ్వాసులైన క్రైస్తవుల యొక్క స్వాస్థ్యము (గలతీ. 3:16-29). దేవుడు వాగ్దానము చేసిన జీవములోనికి మనమిప్పుడు ఎదుగుతూ ఉన్నాము కాబట్టి మనము "దేవస్వభావమును" స్వతంత్రించుకొంటాము (యాకోబు 1:12; 1 పేతురు 2:2; 2 పేతురు 1:4). అపొ. కార్య. 20:32; ఎఫెసీ. 1:14; కొలొస్స. 3:24; హెబ్రీ. 9:15; యాకోబు 2:5 చూడండి. మన క్రొత్తజన్మ క్రమపు సమయములో క్రైస్తవులు, "తన ప్రియ కుమారుని రాజ్యము"లోనికి మార్చబడియున్నాము; అయిన ప్పటికి, మనము మన భౌతిక దేహములు విడచిపెట్టనంతవరకు దేవుని రాజ్యము యొక్క నిత్య దర్శనమును మనము స్వతంత్రించుకొనలేము (1 కొరింథీ. 15:50; కొలొస్స. 1:10-14). విశ్వాసులైన క్రైస్తవులు మరియు చిన్న పిల్లలు సమృద్ధియైన ప్రవేశము పొందుతారు. "నీతిమంతుల నివాసమైన క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి"లోనికి స్వాగతింపబడు క్రైస్తవుల యొక్క "ఉచ్చ స్థితిని" గూర్చి దయచేసి గత అధ్యయనమును మరల చూడండి.

> *అందువలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్త పడుడి, మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు. అలాగున మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క నిత్య రాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహించబడును.*
>
> *2 పేతురు 1:10, 11*

యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు, మెప్పు, ఘనత, మహిమ" క్రైస్తవుల విశ్వాస ఫలితమవుతుంది. మన అంతరంగ పురుషుని యొక్క సహజావసరతల తృప్తి దేవుడు కలిగిస్తాడని మనము విశ్వాసము కలిగి ఉంటాము. మనము గుర్తుంచుకొనినంత కాలము మనము మెప్పు, ఘనత, మహిమ కొరకు చూస్తాము. భౌతిక వస్తువులన్ని నాశనమైపోవునవి గనుక, మన "ఆత్మల" ఉన్నత అవసరతల తృప్తి కొరకు వాటియందు మన సంపూర్ణ నిరీక్షణను ఉంచలేము. మన ప్రస్తుత "మనము" దేవుని యొద్దనుండి వచ్చిన మన "ఆత్మ," నూతన ఆకాశమును, భూమిని స్వాస్థ్యముగా పొందుట మన నిరీక్షణయైయున్నది. దయచేసి గమనించండి, యేసు ప్రత్యక్షమైనప్పుడు ఏమి జరుగు తుందో పేతురు ఉపయోగించిన ఆ అంత్యకాల సంగతులను, పేతురు అర్థం చేసికొనినట్లు మనము అర్థము చేసికొనుట కొరకు దానికి సంబంధించిన లేఖనములను పునరాలోచించుదుము. అతడు "క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి" అను పద సముదాయ మును వాడినాడు కనుక ఈ మాటలకు మనము సంబంధించి యుండవలెను.

ప్రజలు, సాహిత్య సాధనములైన ఉపమానములు, రూపకాలంకారములు, సూక్తులు మొదలగు వాటి సహాయము లేకుండ ఆ భౌతిక తత్వములను గ్రహించలేరు. పౌలు "మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మసంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము" 1 కొరింథీ. 2:13 అన్నాడు. కొన్నిసార్లు దైవికమైన బైబిలు రచయితలు, దైవిక లేక ఆత్మీయ సంగతులను వివరించుటకు; అపవిత్రమైన లేక లౌకికమైన విషయము ద్వారా అర్థము చేసికొనబడు ఉద్దేశములను ఉపయో గించినారు. యేసు ఈ విధమైన బోధను తన ఉపమానముల ద్వారా బోధించినాడు. పేతురు "క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి" గురించి మాట్లాడినప్పుడు తన మనస్సులో ఇది ఉండి ఉండవచ్చును.

మనము చేయవలసిన చివరి సంగతి యేమనగా, ప్రస్తుతము మనము, నివసి స్తున్నటువంటి ఆకాశము మరియు భూమిని గూర్చి తెలిసికొనుట. దేవుడు మానవులను ఎందుకు సృజించెను అను దానికి సంబంధించి ప్రస్తుత ఆకాశము, భూమి యొక్క పౌలు దృశ్యమును దయచేసి రోమా 8:17-25లో చూడండి. యేసు ప్రత్యక్షమైనప్పుడు జరగబోవు సంగతులు మన కొరకు కూడ చెప్పబడినవాటిని, మనము అర్థము చేసికొనక పోయిట్లయితే, మనము పరీక్షింపబడినప్పుడు మనకు ఉండవలసిన విశ్వాస దృక్ప థము మనము కలిగిఉండము. "ఏమి జరుగుతుంది" అను దానిని ఎలా అర్థము చేసికొంటామో అది మన సహజ అవసరతలైన మెప్పు, ఘనత, మహిమ కొరకు సంతృప్తిని ఇస్తుంది. క్రొత్త ఆకాశము, క్రొత్త భూమికి సంబంధించి మనము అనుభవపూర్వక దృశ్యమును కలిగి ఉండవలెను. ఈ పత్రిక అంతమందు అతడు వాడిన పదజాలమునకు ముందు

పేతురు ఏమి జరుగబోతుందని బోధించినాడో దానిని మనము అధ్యయనము చేయుట ద్వారా ఆత్మీయ దృశ్యమును చూడవచ్చును.

క్రైస్తవుల విశ్వాస గురి మన ఆత్మల రక్షణ (soteria పైన చూడండి) (1 పేతురు 1:9). మనము మన శరీరములను విడిచిన తరువాత మన ఆత్మలయొక్క సహజ అవసరతలన్నిటి కొరకు మన రక్షణ సంతృప్తినివ్వవలసియున్నది. "భోజన పదార్థములు కడుపునకును కడుపు భోజన పదార్థములకును నియమింపబడియున్నవి; దేవుడు దానిని వాటిని నాశనము చేయును" 1 కొరింథీ. 6:13 పరిపక్వత చెందిన శరీరములు కలిగిన వారు లైంగిక సంబంధము కొరకు దేవుడిచ్చిన అవసరత కలిగి యున్నారు. "అయితే మనస్సు నిలుపలేనియెడల పెండ్లి చేసికొనవచ్చును; కామ తప్తులగుట కంటె పెండ్లిచేసికొనుటమేలు" 1 కొరింథీ. 7:9. "అందుకు యేసు - ఈలోకపు జనులు పెండ్లిచేసుకొందురు, పెండ్లికియ్యబడుదురు గాని పరమును మృతుల పునరుత్థానమును పొందుటకు యోగ్యులని యెంచబడినవారు పెండ్లి చేసికొనరు, పెండ్లికియ్యబడరు (లూకా 20:34, 35). క్రొత్త ఆకాశము క్రొత్తభూమినందు మననూతన శరీరమునందు లైంగిక వాంఛలు ఉండవని మనము నమ్ముదుము (1 యోహాను 3:2). క్రొత్తఆకాశము క్రొత్త భూమిని గూర్చి తప్పు ఉద్దేశాలు కలిగియున్న ప్రజలను ఇది నిరుత్సహపరచవచ్చును. ప్రజలందరూ ఆహారము కొరకైన సహజ వాంఛ కలిగి ఉంటారు. పరిపక్వత చెందిన సాధారణ ప్రజలందరూ వ్యతిరేక లింగము కలవారితో లైంగిక సంబంధము కొరకు అవసరత కలిగిఉన్నారు. ఇవి నేర్చుకొనిన అవసరతలు కావు, మనలో సహజముగా ఉన్న అవసరతలు. మహిమ, ఘనత, సమాధానమైన మన ఉన్నత అవసరతలలో ఒక దానిని భంగపరచకుండ మన అవసరతలు ఎలా తృప్తి పరచుకొనవచ్చునో మనం యేసునుండి నేర్చుకొనవలసిన అవసరం ఉన్నది (మత్తయి 6:25; రోమా 2:6-10; 1 కొరింథీ. 4:16-18).

బైబిలులో మానవ జాతితో దేవుని సంబంధమును గూర్చిన దేవుని కథలోని సారాంశము, అన్ని సాధారణ వంశములలో పుట్టిన ఆత్మలన్నిటి రక్షణయైయున్నది. మన రక్షణ, యేసు ద్వారా, "జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు," "మనలను మరల జన్మింపజేసెను" అనునది (యోహాను 1:12-14; 1 పేతురు 1:3, 4). అందుకనే ప్రవక్తలు, "ఈ రక్షణను గూర్చి పరిశీలించుచు, తమయందున్న క్రీస్తు ఆత్మ క్రీస్తు విషయమైన శ్రమలను గూర్చియు, వాటి తరువాత కలుగబోవు మహిమలను గూర్చియు ముందుగా సాక్ష్యమిచ్చునప్పుడు, ఆ ఆత్మ, యే కాలమును ఎట్టి కాలమును సూచించుచువచ్చెనో దానిని విచారించి పరిశోధించిరి" 1 పేతురు 1:10, 11. ఆయన శ్రమలు, మన పాపముల కొరకు మరియు మనము "మన రక్షణలో ఎదుగుచుండగా" మనము అనుసరించు మహిమల కొరకు పొందినవి.

ఏదెను తోటలో ఆదాము హవ్వలు రక్షణ కలిగి ఉన్నారు. దేవుడు వారి కొరకు ఏర్పాటు చేసిన ఏర్పాట్లను బట్టి వారి సహజ అవసరతలన్ని తృప్తి పరచబడినవి. వారు సాధించవలసిన ఒక సహజ అవసరత ఉన్నది; అది ఏదైనా ఒకటి సాధించుటలో కలిగి ఉండు ఘనత. దేవుడు, ఆదామును సమస్త భూచరములకు పేర్లు పెట్ట నిచ్చినాడు. హవ్వ అధికముగా సాధించకోరుకొని, దేవుడు వారి కొరకు నియమించిన నిబంధనను మీరునట్లు ఆదామును నడిపించినది (ఆది. 2:19; 3:4-7, 17). తరువాత బైబిలులో మిగిలిన కథ అంతా ఆత్మల రక్షణను గూర్చినది. నిబంధన మీరుటవలన వారు చేసిన పాపము, పరిపక్వతచెందిన ప్రజలందరికి మంచి చెడులు ఎరుగు సామర్థ్యమును ఇచ్చినది (ఆది. 3:22; అపొ. కార్య. 17:26). ఇది ప్రజలందరూ పాపము చేయుటకు కారణమైనది మన సొంత పాపము మనలో ప్రతి ఒక్కరికి ఆత్మీయ మరణమును తీసికొనివచ్చినది (రోమా 5:12).

ఆయన ఇంకా, "యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరూ మారు మనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడై యున్నాడు" 2 పేతురు 3:9 అన్నాడు. అయినప్పటికి, మన క్రొత్త జన్మనందు పాపమరణముల నుండి కలుగు రక్షణ, దేవుడు మనలను **ఎందుకు, ఎలా** సృజించినాడు అను దానిని మార్చదు లేక అది మంచి చెడ్డలను ఎరుగు మన సామర్థ్యమును తీసివేయదు. మన నూతన జన్మ ద్వారా పాపవిమోచన, మన సహజ అవసరతల కొరకు తృప్తిని ఇవ్వదు. అది మనకు దేవునితో సమాధానమును ఇస్తుంది (రోమా 4:25-5:1; 1 పేతురు 1:18-21; 2:21-25). సృజించుటలో ఆయన ఉద్దేశము, దేవస్వభావము వికసించిన వారిలో పొందబడుతుంది మరియు తద్వారా వారు మానవ జాతిలో సార్థకమైన, ఫలవంతమైన సభ్యులు అవుతారు. క్రైస్తవులు దేవుని మహిమపరుస్తారు మరియు సృష్టిలో ఆయన ఉద్దేశము కొరకు ఇతరులను పిలుస్తారు (1 పేతురు 2:11, 12).

పరిపక్వతచెందిన ప్రజలందరూ ఈ జీవము యొక్క నాణ్యత కలిగి ఉండు సహజ అవసరత కలిగియున్నారు. మహిమగల దేవుని కుమారులముగా ఉండుఅవసరత మనము కలిగియున్నాము, అయితే, మనము మన రక్షణ యొక్క ఈ వైఖరినందు ఎదుగువలసియున్నది (1 పేతురు 2:2). యేసు మరణమునందలి మన విశ్వాసము దేవునితో సమాధానము ఇస్తుంది (1 పేతురు 2:24, 25). యేసు మన జీవితములకు చట్టము మరియు వెలుగు. ఆయన యందలి మన విశ్వాసము మనము ఆదాము శరీరమునందుండగా మన ఆత్మ అవసరతలకొరకు సంతృప్తినిస్తుంది. మన తక్కువ అవసరతలకు తృప్తి కలిగిన ప్రజలు, మన "ఆత్మల" ఉన్నత అవసరతల కొరకు తృప్తిని కలిగియుండుటకు సాధ్యపడు శీలము, వ్యక్తిత్వము అను లక్షణములను అభివృద్ధిపరుచుకొంటారు (2 పేతురు 1:5-7 చూడుము). ఉన్నత అవసరతలు, మానసిక భద్రత, మన సాధనలలో మరియు

మహిమలో సాంఘిక అంగీకారము, యేసుక్రీస్తు ప్రత్యక్షమైన తరువాత మనము దేవుని నుండి మెప్పును మరియు నిత్య మహిమ, ఘనతను కలిగిఉంటాము.

యేసు ప్రత్యక్షమైనప్పుడు, విశ్వాసులైన క్రైస్తవులు మరియు చిన్న పిల్లలు ఆనందముగా ఉంటారు. భూమిమీద జీవించిన విస్తారమైన జనసమూహములకు ప్రస్తుతము జీవిస్తున్న కోట్లకొలది ప్రజలకు ఏమి సంభవించబోతుంది? దేవుని కథలో పేతురు ప్రతినాయకుని గుర్తించి నాడు; "మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదుకుచు తిరుగుచున్నాడు" 1 పేతురు 5:8. సాతాను తన ప్రణాళికలో అధిక జనాభాను, వారి సహజ అవసరతల తృప్తి కొరకు అమ్మివేసినాడు. అతను అబద్ధమాడువర్తకుడు (యోహాను 8:44). అతని ప్రస్తుత గురి విశ్వాసులైన క్రైస్తవులను మ్రింగివేయుట. పేతురు తన పత్రిక వ్రాయుటకు ఇది అతని కారణము.

విశ్వాసులైన క్రైస్తవులు కాని ప్రజల చేత పెంచబడు పిల్లలు, వారి జీవితపు యౌవన దశయందు దేవుని ప్రతి నాయకుని చేత త్వరగా మ్రింగివేయబడవచ్చును. అణకువతో నేర్చుకొనుట వలన వారు, వారి తలిదండ్రుల మరియు ఇతర ప్రజల విలువ పద్ధతిలో "పెట్టెలో వారి సంస్కృతిలో పెంచబడతారు" అని చెప్పవచ్చును. విశ్వాసులైన క్రైస్తవులు ఈ యువతతో తమ నిరీక్షణను పంచుకొను అవకాశము కలిగియుండవలెనని మేము ప్రార్థిస్తున్నాము. ఒక వేళ వారు వ్యక్తిగత బైబిలు పఠనము ద్వారా అమూల్యమైన ముత్యమును కనుగొనవచ్చును (మత్తయి 13:45, 46). వారు ఎందుకు, ఎలా సృజింపబడినారను దానిని గూర్చి "మానవ జ్ఞానము"నకు పైగా పెంచబడు మార్గమును కనుగొనవలెను. యేసు బోధించిన రాజ్యసువార్త, దేవ స్వభావమును గూర్చి ప్రజలం దరిని వెలిగించు దేవుని జ్ఞానము (1 కొరింథీ.3:18-20). ప్రజలందరి ఆత్మలు దేవుని యొద్దనుండి వచ్చినవి. మన ఆత్మలు దేవుని పోలికనందు రూపింపబడినవి; కాబట్టి, ప్రజలందరూ దేవ స్వభావమును అభివృద్ధిపరచుకొను శక్తి కలిగి ఉన్నారు. యేసు కీర్తనలు 82:6-8 చెప్పినప్పుడు, క్రైస్తవుల శక్తిని సూచిస్తూ ఉండి ఉండవచ్చును; "అందుకు యేసు-మీరు దైవములని నేనంటినని మీ ధర్మశాస్త్రములో వ్రాయబడియుండలేదా?" యోహాను 10:34.

దురాశపరులైన అబద్ధ బోధకుల యొక్క తీర్పును గూర్చి పేతురు ప్రత్యేకముగా చెప్పి యున్నాడు: "వారికి పూర్వము నుండి విధింపబడిన తీర్పు ఆలస్యము చేయదు, వారి నాశనము కునికి నిద్రపోదు" 2 పేతురు 2:3. వారు "తాముచేయు నాశనముతో తామే నాశనము పొందుదురు" 2 పేతురు 2:12.

మరల లోక చెడునందు చిక్కుబడిన క్రైస్తవులు మారుమనస్సు పొందవలెను లేనిచో "వారు నీతిమార్గమును అనుభవ పూర్వకముగా తెలిసికొని, తమకు అప్పగింప బడిన పరిశుద్ధమైన ఆజ్ఞనుండి తొలగిపోవుటకంటె ఆ మార్గము అనుభవపూర్వకముగా తెలియకయుండుటయే వారికి మేలు" 2 పేతురు 2:21.

అపహాసకులు, వారు ఎరిగిన దానిని లేక నేర్చుకొనిన దానిని ఉద్దేశపూర్వకముగా మరచి పోయిన వారు యేసును కలుసుకొని ఆయన యెదుట మోకాళ్ళూనవలెను (రోమా 14:11, 12). "అయితే ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనము జరుగు దినము వరకు అగ్ని కొరకు నిలువచేయబడినవై, అదే వాక్యము వలన భద్రము చేయబడియున్నవి" 2 పేతురు 3:7. యేసుక్రీస్తు సువార్త ద్వారా, వారి కొరకైన దేవుని రక్షణ ప్రణాళికను జాగ్రత్తగా ఆలోచించుటకు, పైన చెప్పిన పరి స్థితులలో ప్రజలందరూ అవకాశము కలిగిఉండవలెనని, దేవుని ఏర్పరచబడిన వారి మనఃపూర్వక ప్రార్థనయైయున్నది. తరువాత అది వారికి సంబంధించిన విషయము. క్రైస్తవులముగా మనము, విశ్వాసము కలిగిన విశ్వాసులందరికి క్రిందవ్వబడినది ఆశీర్వా దమని వారికి మనము నమ్మిక కలిగించవలెను.

> *మరియు ఇంతకంటె స్థిరమైన ప్రవచన వాక్యము మనకున్నది. తెల్లవారి వేకువ చుక్క మీ హృదయ ములలో ఉదయించువరకు ఆ వాక్యము చీకటిగల చోటున వెలుగిచ్చు దీపమైనట్టున్నది. దానియందు మీరు లక్ష్యముంచిన యెడల మీకు మేలు.* *2 పేతురు 1:19*

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఈ పాఠము యొక్క శీర్షిక ఇది యుగాంత శాస్త్రపు అధ్యయనమని సూచిస్తుంది. దీని అర్థమేమి?
2. ఈ నివాసమునందు మనమంగీకరించుటకు సిద్ధపడుటను గూర్చి "నీతిమంతుల నిత్య నివాసము" అను పద సముదాయము క్రైస్తవులకు ఏమి చెబుతుంది?
3. యేసు మరల ప్రత్యక్షమైనప్పుడు ఏమి జరుగుతుందను దానిని గూర్చి బైబిలు కేంద్రిత ఊహను రూపొందించుకొనుట క్రైస్తవులకు ఎందుకు ప్రాముఖ్యము?
4. "క్రొత్త ఆకాశము క్రొత్త భూమి" అను పదములను ప్రజలు అర్థము చేసికొనుట కొరకు సాహిత్య సాధనములైన రూపకాలంకారములాంటి వాటి యొక్క విలువ ఏమిటి?
5. యేసుక్రీస్తు ద్వారా దేవుడు అనుగ్రహించిన సత్య కృపలను అంగీకరించని జన సమూహములను గూర్చి దేవుడెలా అనుభూతి చెందుతాడు?
6. క్రైస్తవులు వారి గురించి వారు ఎలా అనుభూతి చెందుతారు?